TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 286 | శుక్రవారం జూన్ 20 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## ఇంగ్లీషులో మాట్లాడేవారు

### సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా



● ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవని అమిత్ షా పేర్కొన్నారు.

2లో

## క్షిపణులను చూశాం..

### బాంబుల శబ్దం ఇప్పటికీ ధ్వనిస్తోంది:

భయానక అనుభవాలు పంచుకున్న విద్యార్థి



● ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్ నుంచి తొలిసారిగా 110 మంది భారత్‌కు చేరుకున్నారు. వారు ఎదుర్కొన్న భయానక పరిస్థితులను మీడియాతో పంచుకున్నారు.

2లో

## బేసిన్ల మీద

### అవగాహన లేకుంటే ఎలా



● దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా

● బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా

● సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.

2లో

## బనకచర్ల ప్రాజెక్టు

### అంశంలో అభ్యంతరాలను వివరించాం

**పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు**

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.



వివరాలు 2 లో..



## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

### ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు.

2లో

## దత్తత గ్రామం వాసాలమర్రిని కేసీఆర్ ఆగం చేశారు: మంత్రి పొంగులేటి

● యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు.

2లో



## 'గోదావరి-బనకచర్ల అంశం'..

### త్వరలో ఇద్దరు సీఎంల భేటీ ఏర్పాటు చేస్తామన్నారు:

● గోదావరి-బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.



దిల్లీ: గోదావరి-బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టుపై దిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు అభ్యంతరాలను తెలియజేసిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. "బనకచర్లపై ఆందోళనలను కేంద్ర మంత్రికి వివరించాం. ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రజలు, రైతుల్లో ఆందోళనలు ఉన్నాయి.

2లో

## ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా: ఎంపీ ఈటల



హైదరాబాద్: కాళేశ్వరం విషయంలో తనపై బురదచల్లడం సరికాదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు. "కాళేశ్వరం అంశంలో నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కమిషన్ విచారణ త్వరగా ముగుస్తుందన్న నమ్మకం లేదు. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లివ్వాలి. ఆ ప్రాజెక్టు కేసీఆర్ నిర్మించింది కాదు.. ప్రాణహిత-చేవెళ్ల రీడిజైన్ చేసి కాళేశ్వరం కట్టారు. అన్ని సమీక్షల తర్వాతే దానిపై కొలిక్కి వచ్చాం" అని ఈటల తెలిపారు.

# సంపాదకీయం

## ధిక్కార ఉక్రెయిన్ భవిష్యత్తు ఏమిటి

రెండు దేశాల మధ్య ఘర్షణలకు, ముఖ్యంగా సాయుధ సమరాలకు కారణాలను కేవలం వర్తమానంలోనే చూడకూడదు. గత చరిత్రలోకి కూడా వెళ్ళాలి. ఇది, ప్రస్తుతం భీకర యుద్ధంలో ఉన్న ఉక్రెయిన్, రష్యా విషయంలో మరింత అవసరం. 24, ఫిబ్రవరి 2022న ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున సైనిక దాడిని ప్రారంభించడంతో ఆ రెండు దేశాల మధ్య ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మారింది. ఈ చర్యకు ముందు%– 2021 చివర, 2022 ప్రారంభంలో శిక్షణ విన్యాసాలు పేరుతో ఉక్రెయిన్ సరిహద్దుల వెంబడి 1,00,000 మందికి పైగా తన సైనికులను రష్యా సమీకరించింది. ఫిబ్రవరి 21, 2022న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రసంగంలో ఉక్రెయిన్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించడాన్ని తిరస్కరించారు. అది సోవియట్ యూనియన్ సృష్టి అని, పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌ను రష్యాకు వ్యతిరేకంగా యుద్ధానికి రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. తూర్పు ఉక్రెయిన్‌లోని రష్యా మద్దతు గల, స్వయం–ప్రకటిత ప్రాంతాలైన డొనెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర రాష్ట్రాలుగా గుర్తిస్తున్నట్టు అదే ప్రసంగంలో ఆయన ప్రకటించారు. పిదప, మూడు రోజుల తర్వాత (ఫిబ్రవరి 24) ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక చర్యకు పుతిన్ ఆదేశించారు.రష్యా సైన్యం రష్యా, బెలారస్, ఆక్రమిత క్రిమియా నుంచి బహుళ దిశలలో ఉక్రెయిన్‌పై దాడి చేసింది. కీవ్, ఖార్కివ్, డాన్‌బాస్ ప్రాంతంలోని కీలక నగరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడి, 2014 నుంచి కొనసాగుతున్న సంఘర్షణను తీవ్రతరం చేసింది. నాటో, యూరోపియన్ యూనియన్‌తో ఉక్రెయిన్ సన్నిహితంగా ఉండకుండా నిరోధించడం, ఆ దేశంపై రష్యా నియంత్రణను పూర్తి స్థాయిలో స్థాపించడం అనే భౌగోళిక, రాజకీయ లక్ష్యాలు ఆ దాడి వెనుక ఉన్నాయి. ఉక్రెయిన్ లాంటి ఒక చిన్న దేశం పొరుగున ఉన్న ఒక అగ్రరాజ్యంతో తలపడటంలో (అమెరికా, ఐరోపా దేశాల మద్దతుతోనే అయినప్పటికీ) ఆ చిన్న దేశ ప్రజలు, మేధావుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవలేదు. ఇందుకు బలమైన కారణాలు తప్పక ఉంటాయి. ఈ కోణంలో చరిత్ర విలోకిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య శతాబ్దాల ప్రగాఢ సంబంధాలు ఉన్నాయి. సాంస్కృతిక, రాజకీయ సంబంధాలూ బలంగానే ఉండేవి. అదే సందర్భంలో విభేదాలు, హింసతో కూడిన సంఘటనలు చాలానే ఉన్నాయి.

## రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- జిల్లాలోని 2,38,247 మంది రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల నిధులు జమ**

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు0 జూన్ 19 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,38,247 మంది రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబందించి పంట

Rythu Bharosa Report

| S NO | Date | DBT Success | |
|---|---|---|---|
| | | Farmers | Amount |
| 1 | 16.06.2025 | 168166 | 95.66 |
| 2 | 17.06.2025 | 44006 | 65.06 |
| 3 | 18.06.2025 | 26075 | 53.84 |
| 4 | 19.06.2025 | | |
| | Total | 238247 | 214.56 |

పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 2,38,472 మంది రైతుల ఖాతాలలో రూ. 214 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు. రైతులు కొత్త పాస్ బుక్కులు(05.06.2025 రోజు వరకు) వచ్చిన వారు వ్యవసాయ విస్తీర్ణాధికారులను కలసి సరైన పత్రాలను సమర్పించాలని అన్నారు. వాడుకలో ఉన్న బ్యాంకు అకౌంట్ నెంబర్లను అందించాలని కలెక్టర్ సూచించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :**






నిజామాబాద్ నగరంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 64 మందికి 22,28,000 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని, తులం బంగారం హామీకీ తూట్లు పొడిచారాని ఎద్దేవ చేసారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు.గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గడిచిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

మొదటిపేజీ తరువాయి

దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

మొదటిపేజీ తరువాయి

అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ్ర÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింండ్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## దత్తత గ్రామం వాసాలమర్రిని కేసీఆర్ ఆగం చేశారు: మంత్రి పొంగులేటి




మొదటిపేజీ తరువాయి

తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. కేసీఆర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారని.. అభివృద్ధి చేస్తానని చెప్పి ఆగం చేశారని విమర్శించారు.
“ఇక్కడి ప్రజలకు నాడు ఇచ్చిన హామీలేవీ కేసీఆర్ నెరవేర్చలేదు. రాష్ట్రానికే వాసాలమర్రిని రోల్ మోడల్ చేస్తానన్నారు. కానీ ఈ చిన్న గ్రామాన్ని ఎలాంటి పరిస్థితికి తీసుకొచ్చారో ప్రత్యక్షంగా చూశాం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామంటూ బొమ్మలు చూపించి ఓట్లేయించుకున్నారు. ఏ గ్రామంలోనూ ఇళ్లు కట్టలేదు. భారాస ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం” అని పొంగులేటి అన్నారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు.
“ఈ దేశంలో ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి” అని అమిత్ షా పిలుపునిచ్చారు.
అవును నిజమే.. జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా సొమ్ము : ప్యానెల్ నివేదిక
మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## క్షిపణులను చూశాం.. బాంబుల శబ్దం ఇప్పటికీ ధ్వనిస్తోంది:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: “క్షిపణులు దూసుకొస్తున్నాయి. బాంబుల మోత భయపడుతోంది. అదో భయంకరమైన కాళరాత్రి. ఏం జరుగుతుందో తెలియక, ఏం చేయాలో పాలుపోక బొమ్మల్లా నిల్చుండి పోయాం” అని ఇరాన్‌లోని భారతీయ విద్యార్థులు వారు ఎదుర్కొన్న భయానక పరిస్థితిని వివరించారు. ఇరాన్‌లో (%×త్మీఖఅ%) చిక్కుకు పోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం ‘ఆపరేషన్ సింధు’ (%ూజూవతీఠ్‌అశీఅ ూఱఅఅస్త్రబ%)ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలిసారిగా ఊర్మియా యూనివర్సిటీకి చెందిన 90 మంది మెడికల్ విద్యార్థులతో సహా 110 మంది దిల్లీ చేరుకున్నారు. తొలుత టెహ్రాన్ నుంచి పొరుగుదేశం అర్మేనియాకు వెళ్లి.. అక్కడి నుంచి స్వదేశానికి పయనమయ్యారు.
దిల్లీలో దిగిన మీర్ ఖలీఫ్ అనే ఎంబీబీఎస్ విద్యార్థి మీడియాతో మాట్లాడుతూ.. “క్షిపణులు, బాంబులను ప్రత్యక్షంగా చూశాం. బాంబు దాడుల తీవ్రతకు భవనాలు కంపించిపోయాయి. అక్కడ భయానక వాతావరణం ఉంది. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మా పక్క భవనంలో నివసిస్తున్న ఓ వ్యక్తి చనిపోయాడు. ఇంకా చాలా మంది భారతీయ విద్యార్థులు అక్కడ చిక్కుకున్నారు. వారంతా తొందర్లోనే స్వదేశానికి రావాలి. ఇరాన్‌లో ఉన్నవారిని రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇండియన్ ఎంబసీ మమ్మల్ని సంప్రదించిన తర్వాతే ఇంటికి చేరగలమన్న నమ్మకం ఏర్పడింది. మీడియాలో కనిపిస్తున్న దృశ్యాలు యదార్థం. అక్కడ భీతావహ పరిస్థితులు ఉన్నాయి.” అని పేర్కొన్నారు.

**మిగతావారినీ రప్పిస్తాం: కీర్తి వర్ధన్ సింగ్**

ఇరాన్ నుంచి భారత్‌కు చేరుకున్న వైద్య విద్యార్థులకు కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. దిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. వారితో నేరుగా మాట్లాడారు. అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిగతా వారిని కూడా స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం తీవ్ర కసరత్తు చేస్తోందని చెప్పారు. తుర్కెమిస్థాన్ మీదుగా మరికొందర్ని రప్పించేందుకు ఇప్పటికే విమానాలు సిద్ధం చేసి ఉంచినట్లు చెప్పారు. అవసరమైన అనుమతులు రాగానే కార్యాచరణ అమలు చేస్తామన్నారు.

## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

మొదటిపేజీ తరువాయి

తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.

## ‘గోదావరి–బనకచర్ల అంశం’..

మొదటిపేజీ తరువాయి




వీటిని పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి చెప్పారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా చూడమని కోరాం. ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ లింక్‌తో పెన్నా బేసిన్‌కు నీరు తీసుకెళ్లొచ్చు. ఇచ్చంపల్లి–సాగర్ అనుసంధాన అంశంపై చర్చకు సిద్ధమని చెప్పాం. త్వరలో ఇరు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి పాటిల్ హామీ ఇచ్చారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా అనుమతులు లభించలేదు. ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని చెప్పాం. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులివ్వాలని కోరాం. రాష్ట్ర ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశాం. పాలమూరు–రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మిడిహట్టికి కేటాయింపులు కోరాం” అని ఉత్తమ్ తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 306 వాహనాలను సీజ్









**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు , సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 306 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిబందనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారు డి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని ఎస్పి వాహనదారులకు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని కోరారు.

# నూతన జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపీ ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :** నిజామాబాద్ నూతన జిల్లా కలెక్టర్ గా నియమితులై, భాధ్యతలను స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డి ని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ మర్యాధ పుర్వకంగా కలిసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపి అర్వింద్ శుబాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా లో కేంద్ర నిధుల ద్వార జరుగు పనుల విషయం లో కలిసి పని చెయాలని కోరారు. జిల్లా లో నూతనంగా నిర్మిస్తున్న అర్ ఓబిలతో పాటు నవోదయ విద్యాలయం ప్రారంభానికి సన్నహలు చేయాలని చర్చించారు.

# భూ భారతి”లో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

**- శ్రద్ధగా శిక్షణ పొంది రైతులకు న్యాయం చేయండి**

**- లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ తరగతులను తనిఖీ చేసిన కలెక్టర్**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్స్డ్ సర్వేయర్ల కోసం ఎంపికైన అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వారిచే అందిస్తున్న సర్వే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు హితవు పలికారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరికీ భూములకు సంబంధించిన అంశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎలాంటి గట్టు తగాదాలు లేకుండా ఉండేందుకు గాను, హద్దులను పక్కాగా నిర్ధారిస్తూ సర్వే మ్యాప్ లను పాస్ బుక్కులలో పొందుపర్చాలని నిర్ణయించిందని అన్నారు. ప్రభుత్వ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించి శిక్షణ ఇప్పిస్తోందని తెలిపారు. భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జత చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్డ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటిలో అందిస్తున్న శిక్షణను చక్కగా నేర్చుకుంటే మంచి ఆదాయ వనరుతో పాటు చక్కటి గుర్తింపు పొందవచ్చని సూచించారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోను కాకుండా బాధ్యతలు నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన ఎంతో ముఖ్యమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో నిర్ణీత మార్కులతో ఉత్తీర్ణులు అయిన వారికి లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**పినపాక (మన వెలుగు) జూన్ 19 :** అశ్వాపురం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో 481 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఎంపీడీవో ముత్యాలరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్ధిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి అని అన్నారు.మనసుంటే మార్గం ఉంటుంది,పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం.పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం అని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతోందని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందు కు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మునిసిపల్ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

**- టీబీ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని**

**- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ**






**నిజామాబాద్ ప్రతినిధి మనవెలుగు జూన్ 19 :** టీబీ వ్యాధిపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని టీబీ వ్యాధి ఎప్పుడైనా ఎవరికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయని అది ధనిక పేద అనే భేద భావాలు లేకుండా ప్రతి ఒక్కరికి వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు.క్షయ వ్యాధిని అంతమొందించడానికి క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. 2030 నాటికి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టినది టీబి ముక్త్ భారత్ కార్యక్రమంతో వందరోజుల టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు వైద్య సిబ్బంది రంగంలోకి దిగారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించడం టిబి రోగులకు పోషకాహారాన్ని మరియు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని టీబీ వ్యాధి ఎప్పుడైనా ఎవరికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయని అది ధనిక పేద అనే భేద భావాలు చూడకుండా ప్రతి ఒక్కరికి వచ్చే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి శానిటేషన్ వర్కర్స్ అందరూ జాగ్రత్తలు పాటిస్తూ తమ విధులు నిర్వహించాలని, గుంపులుగా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. టీబీ లక్షణాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రెండు వారాలకు మించి ఎవరికైతే దగ్గు ఉన్న ఆకలి లేకపోయినా బరువు తగ్గిన చెమటలు పట్టడం, రక్తపు చారలు కనబడిన వారందరూ కూడా టీబి కి సంబంధించిన పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి. నిజామాబాద్ జిల్లాలో ఈరోజు నుండి సరిగ్గా ఐదు రోజుల వరకు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సానిటరీ వర్కర్స్ అందరికీ టిబి, హెచ్ఐవి, హైపెటైటిస్ బి %ఛ% సి ,సిఫిలిస్, బిపి దయాబెటిక్ వంటి వాటికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే డిటిసి ఓ మరియు డి ఎం అండ్ హెచ్ ఓ చేతులమీదుగా టీబి రోగులకు ఫుడ్ బాస్కెట్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా టీబి నియంత్రణ అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి, జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్, మున్సిపల్ ఆఫీసర్ వాహిద్ ఆలి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ఘన్పూర్ వెంకటేష్,జిల్లా పిఎండిటి కోఆర్డినేటర్ రవి, డి.పీ.సీ. లక్ష్మణ్, పి.పి.ఎం. కోఆర్డినేటర్ నరేష్, నాగరాజు, శ్యామల, విజయ మాల మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి పూజ చేసిన టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 19 :** గురువారం కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణంలో భాగంగా స్థానిక వడ్డెర, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో భూమి పూజ చేసిన టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్. వారి వెంట స్థానిక పార్టీ నాయకులు మారు గంగారెడ్డి, మిట్టపల్లి భూమేష్, ఇంద్రాల రవి, పరంధాం, టి రాజా గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో లతోపాటు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 19 :** కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టి పి సి సి సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మెట్పల్లి పట్టణంలోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కోట్లాది దేశ ప్రజల గొంతుక, భారతదేశ ఆశయసాధకుడు, నేటి యువతరానికి ఆదర్శవంతుడైన రాహుల్ గాంధీ ఆలోచనలు, ఆయన జీవితం భావితరానికి అనుసరణీయ మార్గమని కొనియాడారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ, ఓయూ జేఏసీ నాయకులు, పార్టీ జిల్లా ఆర్టిఏ విభాగం చైర్మన్ కాజా అజీమ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి గంగారెడ్డి, చిదుగు కృష్ణ, పోల్కం శివ, విజయ్ పాటిల్, పొన్నల యల్లేష్, గొల్ల తిరుపతి, ముత్యాల రమేష్, బాబు, జావిద్, అప్సర్, శంషు, కరీం, శత్రాజీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ టి . వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జక్రాన్పల్లి మండలం కేష్పల్లి లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం జూన్ 20 2025

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించాలి

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :**
ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ మండల కేంద్రంలో 41 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, లబ్ధిదారులు అందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీఓ దృష్టికి తేవాలని సూచించారు. ఏకధాటి వర్షాలు కురిస్తే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు సమకూర్చుకునేలా చూడాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన

**- కలెక్టర్ మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :**
నిజామాబాద్ కలెక్టర్ మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు అందించే అవకాశం లభించని వారి నుంచి కూడా భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకోవాలని, అన్ని అర్జీలు పరిష్కరించిన మీదట భూ సంబంధిత సమస్యలు మళ్లీ తెర పైకి రాకూడదని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు కిరణ్మయి, సంతోష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చేయండి

**- 577 జీఓ కు తూట్లు పొడుస్తున్నారు**
**- రెండు నెలలుగా వేతనాలు రాక అలమటిస్తున్న అర్చక ఉద్యోగులు**
**- రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి విఆర్ శర్మ**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్19 :**
రాష్ట్ర దేవాదాయ శాఖలో పనిచేసే అర్చక ఉద్యోగులు రెండు నెలలుగా వేతనాలు రాక అర్థాకలి, అప్పుల బాధతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని కురవి శ్రీవీరభద్రస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడి ఆలయ అర్చక ఉద్యోగులతో కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో కురవి శ్రీవీరభద్రస్వామివారి దేవాలయ అర్చకులు రెడ్యాల శ్రీనివాస్ శర్మ, పెనుగొండ అనిల్ శర్మ, దూసకంటి విజయ్ శర్మ, అభిలాష్ శర్మ, రమేష్, వేదపండితులు బాలకృష్ణశర్మ, శ్రీకాంతాచార్యులు సిబ్బంది జగన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా యువజన అధ్యక్షుడు విపుల్ గౌడ్,రూరల్ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :**
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్,తూంపల్లి మహేందర్ సంయుక్తంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎంపిటిసి,జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లోయువతకు ప్రాధాన్యత ఇచ్చి,గెలిచే విధంగా తోడ్పాటుపడాలని అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాన వెళ్లి , స్థానిక ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్ ,నిజామాబాద్ జనరల్ సెక్రెటరీ ఆకాశ్ రెడ్డి ,రూరల్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి ,ఎండి ఇర్ఫాన్ ,సొప్పరి వినోద్ ,రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం,నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తూర్పు రాజేష్, నాడ్కుడా వెంకటేష్, సతీష్ రెడ్డి, దమా సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భే

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) 19 :**
టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో ఎమ్మెల్సీ కవిత భేటీ అయ్యారు. తెలంగాణలోని వివిధ బంజారా పీఠాధిపతులతో కలిసి గురువారం హైదరాబాద్లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 30న హరితామ్ బావాజీ జయంతి సందర్భంగా బంజారా పీఠాధిపతులు, పూజారులకు మఠంలో ప్రత్యేకంగా పూజలు చేసే అవకాశం



కల్పించడంతో పాటు నైవేద్యం సమర్పించడానికి ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే హతిరామ్ బావాజీ పీఠం నిర్వాహకులు, గిరిజన పీఠాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. హరిరామ్ బావాజీ మఠంలో పూజలు చేయడానికి, హారతి ఇవ్వడానికి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలి

**- పాత గ్రామపంచాయతీ భవనాన్ని అంగన్వాడి సెంటర్ కి కేటాయించాలి**
**- చిన్న గూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు భాదా వత్ సురేష్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్19 :**
చిన్న గూడూరు మండలం మేగ్యా తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలనీ సేవాలాల్ సేన చిన్న గూడూరు మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ స్థానిక ఎంపీడీవో రామారావు, ఎంపీఓ రజిని లకు



వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనం పూర్తి చేసి కాంట్రాక్టర్ స్థానిక పంచాయతీ కార్యదర్శి కి అప్పజెప్పినప్పటికీ జాప్యం చేయడం వల్ల స్థానిక ప్రజలకు మరియు అంగన్వాడి భవనాన్ని గ్రామపంచాయతీకి కేటాయించడంతో అద్దె భవనాల్లో సరైన వసతులు లేక ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకు తీవ్ర ఇబ్బంది కావడంతో తక్షణమే నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరడం

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బోథ్ (మన వెలుగు) జూన్ 19 :**
ఇచ్చోడ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం జరిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, అధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుక లు జరిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, ఇచ్చోడ మండల యూత్ అధ్యక్షులు క్రాంతి కిరణ్, సీనియర్ నాయకులు అక్క పెల్లి లక్ష్మణ్ మజీద్ ఖాన్,శంకర్ పటేల్,షేక్ సాదిక్, షేక్ కృదుష్, ప్రవీణ్ పటేల్, షేక్ జహీర్ షేక్ వహీద్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండి.

**బోథ్ (మన వెలుగు) జూన్ 19 :**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ లో డిగ్రీ దోస్త్ ఆన్లైన్ ద్వారా మూడవ దశ ప్రవేశాలు 13-06-2025 నుండి 19-06-2025 వరకు జరుగుతున్నాయి. ఈ మేరకు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని మనవి. ఇచ్చోడ కళాశాలలో మంచి అర్హతలు, అనుభవం గల అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉద్దేశంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. మా లక్ష్యం మంచి విద్య అందించి... భవిష్యత్తులో చక్కటి ఉపాధి ఉద్యోగాలు అందుకొని అభివృద్ధి దిశగా పయనించాలని...అలాగే విద్యార్థుల ఉపాకార వేతనాలు వారి వారి









ఖాతాల్లోనే నేరుగా జమచేయబడతాయి. ఎటువంటి మధ్యవర్తిత్వం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాము అని ప్రైవేట్ డిగ్రీ కళాశాల ల వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తల్లిదండ్రులను, విద్యార్థులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే, ఈ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలనే , ఉద్దేశ్యంతో ఈ ప్రాంత నాయకుల ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం డిగ్రీ కళాశాలను. మంజూరు చేసిందని, అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు.. చదువు కొనసాగిస్తూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బలోపేతం చేయాలని ఇది మనందరి బాధ్యత అని ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19 :**
సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ నియామకమయ్యారు. సోషల్ జస్టిస్ వరల్డ్




హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమేష్ లు జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ట్రాఫిక్ పోలీసులకు భారీ కేడ్లను అందజేసిన మోక్ష డ్రెస్ యాజమాన్యం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 19:**
నిజామాబాద్ నగరంలోని మోక్ష డ్రెస్ యజమాని ప్రవీణ్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో 20 ట్రాఫిక్ బారికేడ్లను గురువారం అందజేశారు. ఈ సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ. బారికేడ్లను నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ ను నియంత్రించడానికి, బందోబస్తులకు, రోడ్ పైన ఇతర అవసముల కొరకు ఉపయోగిస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం, వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వినోద్, శేఖర్, ఎస్ఐ రాహుమతుల్లా, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నేడు కుబేర మూవీ విడుదల

## ఎపిలో టిక్కెట్ల పెంపుపకు అనుమతి



నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి.ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న



మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్

# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల




రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పురంబు




ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా..తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.

# 'థగ్ లైఫ్'కు రక్షణ కల్పిస్తాం: సుప్రీంకు వెల్లడించిన కర్ణాటక ప్రభుత్వం

ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా స్క్రీనింగ్‌కు ఎట్టకేలకు రక్షణ కల్పిస్తామని కర్ణాటక ప్రభుత్వం నుంచి హామీ లభించింది. ఈమేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టుకు వెల్లడించింది.



దీంతో కన్నడనాట ఈ చిత్రంపై అనధికారిక బ్యాన్‌కు సంబంధించి దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యం (పిల్) విచారణను జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్ బెంచ్ ముగించింది.నేడు ఈ పిల్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బెంచ్ పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తరచూ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలు సంఘాలు ఆందోళనలు చేయడంతో కళాసృష్టి నిలిచిపోతోందని పేర్కొంది. "వీటిని ఇక ఏమాత్రం కొనసాగనీయం. కేవలం ఒక అభిప్రాయం వల్ల ఒక చిత్రాన్ని ఆపేయాలా..? స్టాండప్ కామెడీని నిలిపివేయాలా..?" అని బెంచ్ ప్రశ్నించింది.ఈ చిత్రం స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 17న ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కర్ణాటక ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. సీబీఎఫ్‌సీ నుంచి అనుమతి వచ్చిన ఈ చిత్ర ప్రదర్శనను ఆందోళనకారులు అడ్డుకోకుండా చూడాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో సినిమాకు రక్షణ కల్పిస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రమాణపత్రాన్ని కోర్టులో దాఖలు చేసింది. దీంతో నేడు పిల్‌ను ముగించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే.

# తెలుసు కదా.. ముగించడమే తరువాయి




సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన తెరకెక్కిస్తున్న చిత్రం 'తెలుసు కదా'. టీజీ విశ్వప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా బుధవారం నుంచి ఆఖరి షెడ్యూల్‌ను ప్రారంభించుకుంది. హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో నాయకానాయికలపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. మరికొన్ని రోజుల్లో పూర్తి కానున్న ఈ షెడ్యూల్‌తో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం డబ్బింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు వెల్లడించాయి. ఈ నెలలోనే తొలి పాటను విడుదల చేసి ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టేందుకు ప్రణాళిక రచిస్తున్నారు. ప్రేమ, వినోదం, భావోద్వేగాల మేళవింపుగా మనసుల్ని హత్తుకునే కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ

# కియారా కోసం బెంగళూరు నుంచి ముంబయికి

కేజీఎఫ్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్న యశ్ తాజా చిత్రం 'టాక్సిక్'. ఇందులో కియారా అద్వాణీ కథానాయిక. ఆమె గర్భంతో ఉండటంతో చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సినిమా చిత్రీకరణను బెంగళూరులో చేస్తున్నారు. దీంతో ముంబయి నుంచి బెంగళూరు వెళ్లి రావడం కియారాకు ఇబ్బందిగా మారడంతో ఈ సినిమా చిత్రీకరణను ముంబయికి మార్చినట్లు తెలుస్తోంది. ప్రయాణాల కారణంగా కియారాకు అసౌకర్యం కలగకూడదని యశ్ సూచించడంతో దర్శకనిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల బడ్జెట్ పెరగకుండా యశ్ పలు సూచనలు కూడా చేసినట్లు తెలుస్తోంది. 90ల్లో గోవాలోని ఓ డ్రగ్ మాఫియా నేపథ్యంలో సాగే కథ ఇది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా తదితర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది.

